క్లుప్తంగా

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



మరికల్: రాబోయే ఎన్నికలలోపు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా బిల్లును ప్రవేశ పెట్టాలని సంఘం రాష్ట్రనాయకులు నర్సింహులు అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పంపల్లి వాల్మీకి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, రమేష్, కో–శాధికారిగా శివ, సహాయ కార్యదర్శులుగా బాలప్ప, పకీరప్పను ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దశాబ్దాలుగా అధికారంలోకి వస్తున్న వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం లేదన్నారు.

చురుకుగా సాగుతున్న పనులు

ధన్వాడ:మండలంలోని కొంగ్రొన్‌పల్లిలో గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. శుక్రవారం పైకప్పు పనులు పూర్తిచేశారు. ఇంకో నెలరోజులో భవననిర్మాణం పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామని సర్పంచ్ పద్మ, గోటూర్ ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి



మక్తల్: ఈ నెల 18నుంచి 22 వరకు జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సిన నైతిక బాధ్యత బీజేపీదేనని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు వెంకటయ్య, బోడితేజ, వెంకటేష్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాయం ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు.. భీమేష్, రాములు, రవి, శివరాజ్, అంజప్ప పాల్గొన్నారు.
దామరగిద్ద: రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అఖిల పక్షపార్టీలు మద్ధతు ప్రకటించి వర్గీకరణ బిల్లును ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ దండోరా నాయకుడు నగేష్ మాదిగ అన్నారు. శుక్రవారం నాల్గోరోజు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ బిల్లు తీసుకువస్తామన్నా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినహామీని నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆనంద్, ఈదప్ప, జీకే వెంకటప్ప, ఈరప్ప, బస్సప్ప, నర్సప్ప, వెంకటప్ప, బాబు, గోవింద్, లచ్చప్ప, ఏర్పుల బాబు, హన్మంతు, నారాయణ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష

నారాయణపేట: దొంగతనం కేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్లకు చెందిన నిందితుడు బొంతల మూర్తికి రెండేళ్ల జైలు శిక్షతోపాటు రూ.400 జరిమానా విధిస్తూ అడిషనల్ జేఎఫ్ సీఎం జడ్జి జాకియా సుల్తానా శుక్రవారం తీర్పునిచ్చారు. కేసు వివరాలిలా.. 2019 నవంబర్ 5న జిల్లాకేంద్రంలోని శాసన్‌పల్లిరోడ్డు సరస్వతీనగర్ మ్యాకల రాజేశ్వరమ్మ తనఇంట్లో తలుపులు పగలకొట్టి బంగారు, నగదుచోరీకి గురైనట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్‌ఐ శ్రీనివాసులు, సీఐ సంపత్ కేసు నమోదుచేశారు. ఆ కేసును ప్రస్తుత ఎస్‌ఐ విజయ్‌కుమార్, సీఐ రవిబాబు, అడిషనల్ పీపీ సురేష్ ఉత్తర్వులమేరకు కోర్టు డ్యూటీ అధికారి నిందితుడిని జిల్లా జైలునుంచి కోర్టుకు హాజరు పర్చగా నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నారు. కోర్టులో నిందితుడిపై నేరం రుజువుకావడంతో జడ్జి శిక్షను విధిస్తూ తీర్పునిచ్చారు.

ఆశ కార్యకర్తలకు రూ. 18వేలు ఇవ్వాలి

నారాయణపేట: ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25 నుంచి నిరవధిక సమ్మెను చేయనున్నామని శుక్రవారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ శైలజకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు గడుస్తున్న దశాబ్ది ఉత్సవాలు ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందన్నారు. ఆశాకార్యకర్తలకు వేతనం ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. సమ్మెనోటీస్ అందజేసిన వారిలో దస్తమ్మ, నరసమ్మ, పద్మవతి, లక్ష్మి, నిర్మళ, రాణి తదితరులు ఉన్నారు.

నేటినుంచి వెంకన్న ఉత్సవాలు

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని నిడ్జింత శివారులోని దేవరగట్టులో శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 6గంటలకు ధ్వజారోహణం, 7గంటలకు గణపతి, కలశపూజ, అభిషేకం, అలంకరణ ఉంటుందన్నారు. 10 గంటలకు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి దేవరగట్టు వరకు స్వామి వారి పల్లకీసేవా, అనంతరం జల్దిమహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

• ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నర్వ: కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు చేరువయ్యాయని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ జయరాములుశెట్టి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయాశాఖల అధికారులు విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, ఇరిగేషన్, స్త్రీశిశు సంక్షేమశాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తమ గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీచ్చారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు ఎనిమిది మందికి కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకోని కుటుంబాలు ఉండవన్నారు. ప్రతి గడపకు ఏదో ఒక్కసంక్షేమ పథకం అందించామని సగర్వంగా చెబుతున్నామన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మీ, షాదిముబారక్, దళితబంధు, గృహలక్ష్మి కులవృత్తుల వారికి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జయారములు శెట్టి, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుదర్శన్, వైస్ ఎంపీపీ వీణావతి, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మన్న, మండ్ల చిన్నయ్య, అన్నిశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.
ఊట్కూర్: బీఆర్‌ఎస్ పటిష్టతకు కృషిచేద్దామని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పగిడిమారి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు బాలప్ప, నాగేష్, కృష్ణ తదితరులు 30మంది పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీ, సూర్యప్రకాశ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, అరవింద్‌గౌడ్, ఎంపీటీసీ జాఫర్, రవిప్రసాద్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, భీంగౌడ్ పాల్గొన్నారు.

ఆత్మహత్యలు పరిష్కారం కాదు



మాట్లాడుతున్న డాక్టర్ సౌభాగ్యలక్ష్మి

మక్తల్: బలవన్మరణాలకు పాల్పడటం అంతిమ పరిష్కారం కాదని ఎస్‌సీడీ ప్రోగ్రాం డాక్టర్ సౌభాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మక్తల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మురళిధర్‌చారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో విద్యార్థులకు ఆత్మహత్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతిఏటా 8 లక్షకుపైగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రతి 40 నిమిషాలకు ఒకరు బలన్మరణానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొందరపడి ఆత్మహత్య చేసుకోవద్దని.. ఒక్కనిమిషం ఆగి ఆలోచిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే 14416కి ఫోన్ చేసి సమాచారం ఇస్తే మీ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి, సమైద్‌హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ సభను జయప్రదం చేయాలి

మక్తల్: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ఏఐసీసీ అబ్జర్వర్ మోహన్‌కుమార్ ధీమా వ్యక్తంచేశారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.. ఈ నెల17న తుక్కుగూడలో నిర్వహించనున్న కాంగ్రెస్ బహిరంగసభకు నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రవికుమార్‌యాదవ్, సిద్దార్థరెడ్డి, ఆనంద్‌గౌడ్, నర్సింహులు, రవికుమార్, గోవర్దన్ పాల్గొన్నారు.
మరికల్: ఈ నెల 17న హైదరాబాద్‌లో తుక్కుగూడలోని నిర్వహించనున్న సోనియాగాంధీ బహిరంగ సభకు అత్యధికంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని జిల్లా బీసీసెల్ చైర్మన్ కృష్ణయ్య, మండల అధ్యక్షుడు వీరన్న పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందని తెలిసి కూడా తెలంగాణరాష్ట్రం ఇచ్చిన ఘనకీర్తి కేవలం సోనియాగాంధీకే దక్కుతుందన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ బీసీసెల్ అధ్యక్షుడిగా సత్యన్నను ఎన్నుకున్నారు. హన్మంతు, సత్యన్న, రామకృష్ణ, హరీష్, రఘు, ఆంజనేయులు, చెన్నయ్య, రాజు, అంజిరెడ్డి, రఘు, మొగులప్ప పాల్గొన్నారు.



కోస్గిలో విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత తిరుపతిరెడ్డి

కోస్గి: తుక్కుగూడలో నిర్వహించనున్న కాంగ్రెస్ బహిరంగ సభకు తరలిరావాలని నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సూచించారు. శుక్రవారం కోస్గిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రానున్న ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని, విజయభేరి సభకు గ్రామస్థాయి నుంచి తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. వార్ల విజయ్‌కుమార్, తుడుం శ్రీనివాస్, బెజ్జు రాములు, ఇద్రీస్, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, అన్న కిష్టప్ప, నరేందర్,

రుణాలను వడ్డీతో సహా మాఫీ చేయాలి

నారాయణపేట రూరల్: రైతు రుణాలను వడ్డీతో సహా మాఫీచేసి రైతులను ఆదుకోవాలని ఏఐపీకేఎస్ జిల్లా సహ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని బండగొండలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఆ సంఘం జనరల్‌బాడీ సమావేశానికి హాజరై మాట్లాడారు. 2018లో తీసుకున్న రుణం ఇప్పటికీ వడ్డీపెరిగి భారంగా మారిందని, ప్రభుత్వం మాఫీ చేస్తున్న రుణం కేవలం వడ్డీలకే సరిపోతుందన్నారు. అనంతరం బండగొండ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా శానప్ప, ప్రధాన కార్యదర్శిగా కనకప్ప, సహాయ కార్యదర్శిగా బీమప్ప, రాములుతోపాటు పదిమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

రైతు రుణాలు రద్దు చేయాలి..

ఊట్కూర్: రైతులు తీసుకున్న బ్యాంక్, ప్రైవేట్ అప్పులను ప్రభుత్వం రద్దుచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో రైతులు, వ్యవసాయ కార్మికుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ వ్యవసాయ విధానాలతో రైతులకు అందించే ఎరువులు, పురుగుల మందులు, యంత్రపరికరాలపై అందించే సబ్సిడీని పూర్తిగా ఎత్తివేసిందని, దీని ఫలితంగా ధరలు నాలుగింతలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్, ఇఫ్ట్యు జిల్లా అధ్యక్షుడు కిరణ్, చెన్నప్ప, బాబు, సుశాంత్, కృష్ణయ్య తదితతరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో మాట్లాడుతున్న సలీం

ముశ్రీఫాలో అవగాహన కార్యక్రమం

కోస్గి: వినాయక చవితి నేపథ్యంలో ప్రతి ఒక్క మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సైన్స్ ఉపాధ్యాయుడు మల్లేశం సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిధిలోని ముశ్రీఫా జెడ్పీ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకులపై యంగ్ ఎర్త్ లీడర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రంగుల కలుషితంతో జీవరాశికి, మానవ మనుగడకు కలిగే నష్టాన్ని సమగ్రంగా వివరించారు. అనంతరం మట్టి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నిరసన 'కళ'

నారాయణపేట రూరల్: సమగ్రశిక్ష ఉద్యోగులు తమ నిరసనలోను కళను ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద మున్సిపల్‌పార్క్ వద్ద 11వ రోజు రిలేదీక్షలు కొనసాగాయి. శుక్రవారం ఆర్ట్ టీచర్లు రోడ్డుపై సమగ్రశిక్ష సింబల్‌ను వేసి కళానైపుణ్యాన్ని ప్రదర్శించారు. లోగోకు పైభాగంలో మొక్కను దించి ఆకులపై దీక్షలో భాగమైన సమగ్ర శిక్షఉద్యోగుల విభాగాల పేర్లు ఉంచి తమను రెగ్యులర్ చేయాలని రాశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ..ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలుచేయాలని, వెట్టి చాకిరికి స్వస్తి పలికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజశేఖర్‌గౌడ్, అల్తాఫ్ హుస్సేన్, వెంకట్రాములు, మహేష్, నారాయణపవార్, రవిప్రకాష్, ఆరీఫ్‌అహ్మద్, కరీష్మ, హైమావతి, కళావతి, సరస్వతి, రమేష్, నాగేందర్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

క్రీడలతో మానసిక ఉల్లాసం



మాట్లాడుతున్న బాలకృష్ణారెడ్డి

మక్తల్: క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు, శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రికెట్‌టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సమాజసేవకోసం తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం క్రికెట్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 60వేలు, రెండో బహుమతి రూ. 40 వేలు, మూడో బహుమతి రూ. 25 వేలు ఉంటాయన్నారు.అనంతరం ఆయనను క్రీడాకారులు శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, రవికుమార్‌యాదవ్, డీఎస్‌ఓ వెంకటేష్, గోపాల్‌రెడ్డి, కట్టసురేష్, ఆంజనేయులు, నర్సింహారెడ్డి, రంజిత్‌రెడ్డి, నీలప్ప, రవికుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మండపాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోండి

నారాయణపేట రూరల్ : వినాయక చవితి సందర్భంగా నిర్వాహకులు మండప ఏర్పాటు సమయంలో తప్పనిసరిగా ఆన్‌లైన్‌పోర్టల్‌లో దరఖాస్తుచేసుకోవాలని సీఐ రవిబాబు సూచించారు. పట్టణంలోని నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసులు ఏర్పాటు చేసిన వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేయాలని, విగ్రహ ప్రతిష్ఠాన ఈ నెల 18 నుంచి నిమజ్జనం 28 వరకు శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు.
నర్వ: వినాయక మండపాల ఏర్పాటుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఐ కురుమయ్య అన్నారు. ఈ నెల 18నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు నిర్వాహకులు ముందస్తుగా ఆన్‌లైన్‌లో ట్ఎస్ జీఛ్ఛి.జౌట్ి.జీ ు. వెబ్‌సైట్‌లో నమోదుచేసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఉత్సవాల కార్యనిర్వాహకులు ఈ లింక్‌లో నమోదుచేసుకుని సహకరించాలన్నారు. శాంతియుతంగా నిర్వహించుకునేందుకే పోలీస్‌శాఖ ఈ ఆన్‌లైన్ దరఖాస్తు సేవలను ప్రవేశపెట్టిందన్నారు.
కోస్గి: వినాయక మండపాల ఏర్పాటుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సీఐ జనార్దన్ గౌడ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. మండలాలోని అన్నిగ్రామాల్లో వినాయక ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసే గణేష్‌మండపాల వివరాలను ఆన్‌లైన్‌లో పోలీస్‌శాఖ ఏర్పాటుచేసిన ప్రత్యేకపోర్టల్‌లో నమోదుచేసి సంబంధిత వివరాలు పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలని ఆయన సూచించారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మెలగాలని ఆయన కోరారు.


బహిరంగ సభను జయప్రదం చేయండి

కృష్ణా: సీఎం కేసీఆర్ శనివారం పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతలను ప్రారంభించేందుకు కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్లపూర్‌కు వస్తున్నా సందర్భంగా మండల బీఆర్‌ఎస్ నాయకులు అధికసంఖ్యలో తరలిరావాలని మండల అధ్యక్షుడు విజప్పగౌడ, ప్రధాన కార్యదర్శి మోనేష్ కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతులకు సాగునీరు, రైతుబంధు, నిరంతర విద్యుత్‌ను అందించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ తమ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు శివరాజ్‌పాటీల్, శివప్ప, గజ్జి ఆంజనేయులు, ఖాదర్, రమేష్ ఉన్నారు.

మైనార్టీ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.5లక్షల కేటాయింపు

ధన్వాడ: మండల కేంద్రంలో మైనార్టీ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేసినట్లు జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు వాహీద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనానికి నిధులు తక్కువవడటంతో తన కో–ఆప్షన్‌ఫండ్ నుంచి రూ.5లక్షలను కేటాయించమని ఆయన తెలిపారు. నిధులు కేటాయించడంతో మైనార్టీలు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌కుమార్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ధర్నా



మద్దూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వంట చేసిన ఏజెన్సీ మహిళలకు 9 నెలలుగా బిల్లులు రాకపోవడంతో శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ప్రభుత్వం బకాయి బిల్లులు చెల్లించి, నెలనెల బిల్లులు చెల్లిస్తేనే విద్యార్థులకు వంటచేస్తామని, అప్పటివరకు మధ్యాహ్నభోజనం వండమన్నారు. అనంతరం జీహెచ్‌ఎం సమద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పద్మమ్మ, గోవిందమ్మ, లలిత, రేణుక, నారాయణమ్మ, వెంకటమ్మ, పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

మాగనూర్: ఈ నెల 17న విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఉమ్మడి మాగనూర్, కృష్ణ మండలాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు మోనేష్ ఆచారి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో నిర్వహించనున్న జయంతి ఉత్సవాల్లో విశ్వబ్రాహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కృష్ణయ్య, కాళప్ప, విజయ్, రాఘవేంద్ర, దేవేంద్రప్ప, బ్రహ్మనందం, నారాయణ, శ్రీధర్, వెంకటేష్, గోపాల్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



మాగనూర్‌లో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నారాయణపేట రూరల్: ఓటరు నమోదు అవగాహనలో భాగంగా శుక్రవారం మండలంలోని జాజాపూర్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రంగోలి పోటీలను నిర్వహించారు. ఈ మేరకు జెడ్పీసీఈఓ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఓటు హక్కు అనేది ఒక వజ్రాయుధం వంటిదని, 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం చక్కటి ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందించారు. అడిషనల్ డీఆర్డీవో అంజయ్య, గ్రామ సమైఖ్య అధ్యక్షురాలు చంద్రకళ, ఏపీఎం శకుంతల, సీసీలు విజయ్, వసంత, నర్సింహులు పాల్గొన్నారు.
ఊట్కూర్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును కల్గి ఉండాలని జెడ్పీసీఈఓ జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని పంచాయతీ వద్ద ఓటరు నమోదుపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 19 వరకు నూతన ఓటరుగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ లక్ష్మినర్సింహారాజు, ఏపీఎం నిర్మల, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.
మరికల్: 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మండల మహిళ సమాఖ్య భవనం ఎదుట సభ్యులు శుక్రవారం ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదుచేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీసీఈఓ జ్యోతి, ఎంపీపీ పావని పాల్గొన్నారు.
మాగనూర్: అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపీఎం వనిత కుమారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల మాగనూర్‌తోపాటు వడ్వాట్, మందిపల్లి గ్రామాల్లో ఓటుహక్కుపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీసీఈఓ

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సువర్ణరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఆంజనేయులు, మండలం కన్వీనర్ గోవింద్ రాజ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు రూ.26వేల కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు ఇవ్వాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నర్సింహ, మండల కన్వీనర్ గోవింద్‌రాజు, ఏఐటీయూసీ నర్సింహ, విజయలక్ష్మి, జమున, రాధిక, శ్రీలత, అంబిక, జయమ్మ, సుకన్య, సునీత, సురేఖ, మల్లమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.
మద్దూరు: అంగన్‌వాడీలకు ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నేరవేర్చేవరకు సమ్మె విరమించేది లేదని అంగన్‌వాడీలు తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించి మాట్లాడారు.. కనీస వేతనం రూ. 26 వేలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి సమ్మెకు సీపీఎం, సీఐటీయూ నాయకులు మద్దతు పలికారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు హన్మంతు, అంగన్‌వాడీలు శశికళ, పుష్ప, భాగ్యమ్మ, అమృతమ్మ, శ్రీవాణి, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



మద్దూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు